# ప్రజల కోసమే పార్కుల అభివృద్ధి



సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

● ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, జనవరి 2 : ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని పార్కులను ప్రజల కోసమే అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. అదే విధంగా వాకర్స్‌కు అనుగుణంగా సుందరయ్య పార్కును అభివృద్ధి చేశామని తెలిపారు. వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం మంగళవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో నిర్వహించారు. ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్, వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్-301 గవర్నర్ వై.శ్రీనివాసచారి సమక్షంలో నూతన అధ్యక్షుడు రూపుల వివేక్, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ స్వామిగౌడ్, కోశాధికారి సరిగిరి కిరణ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ పి. రాజులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి రోజూ వాకింగ్, వ్యాయామం చేయడం అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. నూతన అధ్యక్షుడు ఆర్.వివేక్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో పార్కును మరింత అభివృద్ధి చేయడంతో పాటు వాకర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతానని చెప్పారు. మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, స్థానిక కార్పొరేటర్ రవిచారి, పార్టీ సీనియర్ నాయకుడు వెంకటకృష్ణ, దామోదరరెడ్డి, క్లబ్ మాజీ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నిరంజన్‌రెడ్డి, కోశాధికారి సునీల్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ సంతోష్‌గౌడ్, వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు వి. నాగభూషణం, ప్రసాద్, లింగప్రకాశ్, విజయలక్ష్మి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మహా పడిపూజ



బాగ్‌అంబర్‌పేట డివిజన్‌కు చెందిన జీహెచ్‌ఎంసీ వర్క్ఇన్‌స్పెక్టర్ రవి మంగళవారం నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు. – అంబర్‌పేట, జనవరి 2

## బీసీ రిజర్వేషన్ల పెంపునకు చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, ఎర్ర సత్యం, లాల్‌కృష్ణ తదితరులు

కాచిగూడ, జనవరి 2: తెలంగాణలో గ్రామ పంచాయతి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కులాల వారీగా తక్షణమే చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం కోరారు. మంగళవారం కాచిగూడలో ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతం వరకు పెంచాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్ట్‌లో చేర్చిన బీసీల డిమాండ్‌లను వెంటనే అమలు చేయాలని కోరారు. విద్యా, ఉద్యోగాల రిజర్వేషన్లను 25 శాతం నుంచి 52 శాతానికి పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర సత్యం, లాల్‌కృష్ణ, అనంతయ్య, సురేశ్, పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత కలిగిన వస్తువులనే వినియోగించాలి



విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న సరోజావివేక్

చిక్కడపల్లి, జనవరి 2 : నాణ్యత కలిగిన వస్తువులనే వినియోగించాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంస్థల కరస్పాండెంట్ డాక్టర్ సరోజావివేక్ అన్నారు. భారతీయ ప్రమాణాల సంస్థ, హైదరాబాద్ శాఖ సౌజన్యంతో మంగళవారం బాగ్‌లింగంపల్లి అంబేద్కర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు 'రైటింగ్, పోస్టర్ మేకింగ్' కాంపిటేషన్ నిర్వహించారు. అనంతరం విజేతలకు సరోజావివేక్, ప్రిన్సిపాల్ విఠలాచారి బహుమతులు అందజేశారు. విద్యార్థులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీహాల్ పై అంతస్తు నిర్మిస్తాం



సోమసుందర్‌నగర్ వాసులతో సమావేశమైన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

అంబర్‌పేట, జనవరి 2: బాగ్ అంబర్‌పేట డివిజన్ సోమసుందర్ నగర్ పార్కులోని కమ్యూనిటీహాల్ పై అంతస్తు నిర్మాణం తన నిధుల నుంచే చేపడతామని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్. గౌతంరావుతో కలిసి కాలనీవాసులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాలనీలో గల కమ్యూనిటీహాల్‌ను తన నిధుల నుంచి పూర్తి చేశామని, మొదటి అంతస్తుకు కూడా తన బడ్జెట్ నుండి నిధులు కేటాయించామని అన్నారు. అట్టి పనులు ఇప్పటి వరకు ఎందుకు కాలేదనే విషయాన్ని అధికారులతో అడిగి తెలుసుకున్నారు. వై.చంద్రశేఖర్, జె.వై.శాస్త్రి, రాకేశ్‌శర్మ, డి.ఎస్.శర్మ, విష్ణువర్ధన్ రెడ్డి, అన్నపూర్ణ, వనిత పాల్గొన్నారు.

**పరామర్శ..**

బాగ్‌అంబర్‌పేట డివిజన్‌కు చెందిన బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.మల్లేశ్ తల్లి లక్ష్మమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎన్. గౌతంరావుతో కలిసి వెళ్లి పరామర్శించారు. వారి కుటుంబానికి తన సానుభూతిని తెలిపారు.

## ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు శుభాకాంక్షలు



ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను ఆయన నివాసంలో మంగళవారం అడిక్‌మెట్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బి. శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ ఖదీర్, రామస్వామి, ఎ.శ్రీనివాస్, ధర్మ, సత్యనారాయణ, యూనిస్, అబ్బు, హరీశ్ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.
– ముషీరాబాద్, జనవరి 2

## అయోధ్య.. పూజిత అక్షింతల ఊరేగింపు



అక్షింతల ఊరేగింపులో.. కార్పొరేటర్ ఎ.పావని

చిక్కడపల్లి, జనవరి 2 : అయోధ్య శ్రీ రామ మందిరం ప్రాణప్రతిష్ఠ పూజిత అక్షింతల ఊరేగింపు మహోత్సవం మంగళవారం గాంధీనగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొర్పరేటర్ పావని పాల్గొన్నారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ రాములవారి అక్షింతల ఊరేగింపు ప్రారంభించారు. ప్రతి ఇంటికీ జనవరి 15 వరకు అక్షింతలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర నాయకుడు వినయ్‌కుమార్, ఆర్ఎస్ఎస్ కార్యకర్తల వెంకటరమణ, రామరవు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ..



ముషీరాబాద్ నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాపోలు ఆనంద భాస్కర్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మార్తా రమేశ్ లు ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు అతినగరం సుదేశ్, దశరత్, చంద్రమౌళి, మనోహర్, సోమ సతీశ్, తిరుపలి, గణేశ్, శ్రీనివాస్, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు. – ముషీరాబాద్, జనవరి 2

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం..



వీవీ గిరి నగర్‌లో యువజన కాంగ్రెస్ నాయకుడు సాయికీర్త్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని కాంగ్రెస్ నగర నాయకుడు అనిల్‌కుమార్ యాదవ్ ప్రారంభించారు. గుర్రం చంద్రకళాశంకర్, మాజీ కార్పొరేటర్ అరుణ జయేందర్‌బాబు, నాయకులు అభిషేక్ కెనెడీ, బి. నర్సింగ్‌రావు, గుండు జగదీశ్‌బాబు, శీలం సత్యనారాయణ, జానకి సుధాకర్, మధుమతి పాల్గొన్నారు. – చిక్కడపల్లి, జనవరి 2

## దళితుల పక్షపాతి భాగ్యరెడ్డి వర్మ



సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నర్సింహారెడ్డి

ముషీరాబాద్, జనవరి 2: దళితుల కోసం పోరాడిన మహనీయుడు భాగ్యరెడ్డి వర్మ అని మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి అన్నారు. చిక్కడపల్లి త్యాగరాయగానసభలో జరుగుతున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా మంగళవారం భాగ్యరెడ్డి వర్మ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన భాగ్యరెడ్డి వర్మ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత తుమ్మల రామసత్యనారాయణ, బీఎస్ఆర్ మూర్తి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైలుఎక్కుతుండగా పడి వృద్ధుడు మృతి

కాచిగూడ, జనవరి 2 : రైలు ఎక్కుతుండగా కిందపడి వృద్ధుడు మృతి చెందిన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మణాచారి తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్‌కు చెందిన ఎలేటి గోవింద్(73)మంగళవారం గుంతకల్‌కు వెళ్లడానికి కాచిగూడ రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాం-5లో కదులుతున్న ఎలహంక రైలు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

## ఎంబీసీలకు నిధులు కేటాయించాలి

చిక్కడపల్లి, జనవరి 2 : బీసీ, ఎంబీసీ, సంచారజాతుల సంక్షేమానికి 2024-25 కొత్త బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాణ డిమాండ్ చేశారు. మంగళవారం సీఎం రేవంతరెడ్డికి జాతీయ ఎంబీసీ సంఘాల సమితి తరపున రాసిన లేఖను ఆయన విడుల చేశారు. అత్యంత వెనకబడిన కులాల సంక్షేమం పై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. రాజకీయ విద్యా, ఉద్యోగ, రంగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేవారు.

## రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాచిగూడ, జనవరి 2: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ మల్లికార్జున్ తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(55)మంగళవారం బుద్వేల్-ఉందానగర్ రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా దవాఖానకు తరలించారు. మృతుని ఒంటిపై మెరున్ రంగు టీషర్ట్, బూడిద రంగు నెక్కర్ ధరించి, ఎత్తు 5.0 ఉన్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.